క్లుప్తంగా

ఎమ్మెల్యేకు ఆహ్వానం

కొత్తగూడెంటౌన్: ఫిబ్రవరి 24న కొత్తగూడెంలోని ఇల్లెందు క్రాస్ రోడ్డు సమీపంలోని కార్తీక వనం నర్సరీలో విశ్వశాంతి కళ్యాణ మహోత్సం అష్టలక్ష్మి యాగం జరగనుంది. శనివారం శ్రీచండీ సర్వజ్ఞ పీఠం వ్యవస్థాపకులు, వేదపండితులు దండిబోట్ల రామాంజనకుమార శర్మ ఇల్లెందులో ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి కోరం కనకయ్యకు ఆహ్వాన పత్రం అందజేశారు.

కల్యాణ మండపం ప్రారంభం



కల్యాణ మండపం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, చైర్మన్ డీవీ

ఇల్లెందు: పట్టణంలోని కళాసీ బస్తీలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆర్యవైశ్య కల్యాణ మండపాన్ని శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సీఐ టి.కరుణాకర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చారుగుండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, నగేష్‌కుమార్, బసవయ్య, రవి, కటకం బాలకృష్ణ, గౌరిశెట్టి నగేష్, పసుమర్తి శ్రీనివాస్, అర్వపల్లి రాధాకృష్ణ, అనుబాబు, మానాల నారాయణమూర్తి, వెంకటేశ్వర్లు, వీరన్న, ప్రభాకర్, తవిడిశెట్టి నాగరాజు, గోరంట్ల విజయకుమార్, భాస్కర్, కాటేపల్లి నరేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

టేకులపల్లి: తొమ్మిదోమైలు తండాకు చెందిన తేజావత్ సేవ్యా (38) ఈనెల 3న యాష్ ట్యాంకర్ ఢీకొని మృతి చెందాడు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం. భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారు. కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసించిన సేవ్యా స్నేహితులందరూ కలిసి శనివారం కర్మల కార్యక్రమానికి హాజరై మృతుడి భార్య ఉషారాణికి రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. జర్పుల రాజేందర్ నాయక్, పడియా వెంకటేశ్వర్లు, భూక్యా రవి, జే.వీరు, కిషన్, శ్రీను, లక్ష్మణ్, వెంకటేష్, సుమన్, భద్రం, మంగీలాల్, ఫూల్‌సింగ్, మోహన్, భద్రు పాల్గొన్నారు.

దుప్పట్లు, బియ్యం వితరణ



గిరిజనులకు దుప్పట్లు, బియ్యం అందజేస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

పాల్వంచరూరల్: మండల పరిధి ఉల్వనూరు గ్రామపంచాయతీలోని కొత్తూరు గ్రామంలో శనివారం హ్యాపీ టూ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శంకర్, సరస్వతి, మీనాక్షి, నవీన్, మనీష్, దిలీప్, రామకృష్ణ పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

జూలూరుపాడు: ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా లారీని రోడ్డుపై నిలిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై స్థానిక పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ బి.పురుషోత్తం తెలిపిన వివరాలు... గత నెల 11వ తేదీ రాత్రి ఏపీ రాష్ట్రం మచిలీపట్నంకు చెందిన కంగాల బుచ్చిబాబు అనే డ్రైవర్ ఖమ్మం నుంచి కొత్తగూడెం వెళ్తూ జూలూరుపాడు మండలం వినోభానగర్ గ్రామ సమీపంలో లారీని ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై నిలిపాడు. సూర్యాపేట జిల్లా మల్లారెడ్డిగూడెంకు చెందిన ఎస్.లోహిత్ బైక్‌పై కొత్తగూడెం వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. గాయపడిన లోహిత్ ప్రస్తుతం హైదరాబాద్ చికిత్స పొందుతున్నాడు. బాధితుడి తండ్రి నరసింహాచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ బుచ్చిబాబుపై కేసు నమోదు చేసినట్లు పురుషోత్తం చెప్పారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన

ఇల్లెందు: ప్రతీ ఒక్కరికి కుష్ఠు వ్యాధి పట్ల అవగాహన ఉండాలని, దానిని గుర్తిస్తే వ్యాధిని నివారించవచ్చని డీపీఎంఓ గన్యా నాయక్ తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ ఆదేశానుసారం ఇల్లెందు ఆస్పత్రిలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుష్ఠు వ్యాధి మైకో బ్యాక్టీరియం లెప్రీ అనే బ్యాక్టీరియా వల్ల సంక్రమిస్తుందన్నారు. నరాలకు, చర్మానికి సోకుతుందని తెలిపారు. వంశపారంపర్యం కాదన్నారు. లింగ బేధం అంతకంటే కాదని, 6 నుంచి 12 నెలల లోపు మందులు వాడితే ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. డాక్టర్ మురళీ కృష్ణ, సీహెచ్‌ఓ స్వర్ణలత, హెచ్‌ఈఓ విజయకుమార్, సూపర్‌వైజర్ రాజు, ఏఎన్‌ఎం వెంకటరమణ పాల్గొన్నారు.







కొత్తగూడెంటౌన్ రామవరంలో పతంగుల షాపు వద్ద చిన్నారులు, పెద్దబజార్‌లో... గాలిపటాలు ఎగురవేస్తున్న విద్యార్థులు

గాలిపటాలతో యువత జోష్..

- మార్కెట్‌లో పతంగుల అమ్మకాల జోరు..
- ఆకట్టుకుంటున్న డిజైన్లు

కొత్తగూడెంటౌన్/సుజాతనగర్: తెలుగువారి పండుగ సంక్రాంతి రానే వచ్చింది. ఈనెల 14వ తేదీన భోగి, 15న మకర సంక్రాంతి, 16న కనుమ పండుగ కావడంతో మూడురోజుల పండుగ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఎంతో ఇష్టంగా జరుపుకునే వేడుక సంక్రాంతి. పిల్లలు, యువతీ యువకులు పతంగులు ఎగురవేసేందుకు ఉత్సాహం చూపుతుంటే, పురుషులు కోడిపందేలను చూసేందుకు, ఆడేందుకు పక్కరాష్ట్రమైన ఆంధ్రాకు తరలివెళ్లేందుకు ఉత్సాహంగా ఉన్నారు. సంక్రాంతి అంటే మొదట గుర్తొచ్చేది పతంగులే.. వాటి వెంట పరుగులు తీసే పిల్లలు గాలిపటాల కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

విక్రయాల జోరు..

సంక్రాంతి వచ్చిందంటే యువకులు వీధుల్లో పెద్ద సంఖ్యలో చేరి పతంగులు ఎగురవేస్తూ పందేలు



సుజాతనగర్: హైస్కూల్‌లో గాలిపటాలు ఎగురవేస్తున్న యువకులు

పెట్టుకుంటారు. రకరకాల మాంజాలు, వివిధ ఆకృతుల పతంగులు ఇందుకు మార్కెట్‌లో ఉన్నాయి. దుకాణాల్లో పతంగులు, మాంజా, దారాలు, క్యాండిల్స్, ప్యారాషూట్, ఫ్యాన్సీ ఐటెంలు, చరఖా, ట్రెడ్ చెరఖా, చిన్నపిల్ల ఫ్యాన్సీ ఐటెంలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. పతంగులు ఒక్కొక్కటి రూ.10 – 150 వరకు విక్రయిస్తున్నారు. ఇక మాంజా రూ.50 – 300 వరకు ధర పలుకుతుంది. ఈసారి ప్రత్యేకంగా వివిధ ఆకృతుల్లో ఉండే పతంగులు అందుబాటులోకి వచ్చాయి.

హైదరాబాద్, మహారాష్ట్ర, జైపూర్, పూణే ప్రాంతాల నుంచి వీటిని స్థానిక వ్యాపారులు తీసుకొచ్చి అమ్మకాలు సాగిస్తున్నారు. స్కైల్యాంప్ గాలిపటాలు ప్రత్యేకంగా అందరినీ ఆకర్షిస్తున్నాయి. వీటి ధర రూ.80 – 200, 300 వరకు అమ్ముతున్నారు.

ప్రతీ సంవత్సరం ఎగురవేస్తా..



గాలిపటం ఎగురవేయడం అంటే నాకు చాలా ఇష్టం. ప్రతీ సంవత్సరం వివిధ రకాల గాలిపటాలు కొనుక్కొని స్నేహితులతో కలిసి ఎగురవేస్తుంటాను. అన్ని పండుగల కంటే సంక్రాంతి అంటేనే ఎక్కువ ఇష్టం. ఈసారి మాకు స్కూల్‌కి ఆరు రోజులు సెలవులు వచ్చాయి.

– వి.రాకేష్, 7వ తరగతి, సుజాతనగర్

గాలిపటాలు అంటే ఇష్టం...



గాలిపటాలు అంటే చాటా ఇష్టం. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సంక్రాంతి పండుగ వచ్చింది. ఈ పండుగకు మూడు రోజులు గాలిపటాలు ఎగురవేస్తాం. ఒక్కోసారి సెలవు రోజుల్లో కూడా గాలిపటాలు స్నేహితులతో కలిసి ఎగురవేస్తుంటాం. చాలా సంతోషంగా ఉంటుంది.

– కె.చరణ్,7వ తరగతి, సుజాతనగర్

పతంగులకు గిరాకీ ఉంది..



పండుగకి గాలిపటాలకు గిరాకీ ఉంది. రకరకాల రంగురంగుల డిజైన్లు, అమ్ముడుపోతున్నాయి. గత ఏడాది రూ.3లక్షలకు పైగా అమ్మకాలు జరిపాం. ఈ సారి ఎక్కువగా అమ్ముడు పోతాయని అనుకుంటున్నాం. జైపూర్, పూణే నుంచి తెచ్చిన క్లాత్, ల్యాంప్ గాలిపటాలు ఎక్కువగా కొంటున్నారు.

– సంజయ్‌సాహూ, కొత్తగూడెం

జిల్లా సమస్యలు పరిష్కరించండి



భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇస్తున్న జేబీ శౌరీ

కొత్తగూడెంరూరల్: జిల్లాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను టీపీసీసీ సభ్యుడు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరీ శనివారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో కొంత మంది రాజకీయ నాయకులు లిక్కర్ సిండికేట్, భూ దందాలకు పాల్పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీలో పదవులు లేకపోయినా ఉన్నట్లు ప్రభుత్వ అధికారుల వద్ద హల్‌చల్ చేస్తున్నారని మంత్రికి ఫిర్యాదు చేశారు. సింగరేణి, కేటీపీఎస్ సంస్థలలో ఉన్న కాంట్రాక్టర్లులకు కాంట్రాక్ట్ పనులు అప్పజెబుతున్నారని, దీంతో బయటివారికి ఉపాధి దొరకడం లేదని వివరించారు. చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న కామేశ్

పాల్వంచ: గ్రామస్థాయి నుంచి బీఎస్పీని బలోపేతం చేయాలని, అందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇన్‌చార్జ్ యెర్రా కామేశ్ అన్నారు. శనివారం స్థానిక వర్తక సంఘ భవన్‌లో మధు అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కామేశ్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీఎస్పీ పోటీ చేస్తుందన్నారు. డబ్బు, ఓటు బ్యాంక్ రాజకీయాలు కులాలు, మతాలను విడదీస్తూ వారి మధ్య కుమ్ములాటలకు పెట్టి రాజ్యాధికారాన్ని సాధించడం మా పార్టీ సిద్ధాంతం కాదన్నారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నడిపింటి మధు, ఉపాధ్యక్షుడిగా సిద్దార్థ పూలే, ప్రధాన కార్యదర్శిగా బూర్గుల కరుణాకర్, కోశాధికారిగా జి.దామోదర్, కార్యదర్శిగా కేసుపాక కృష్ణ, సహాయ కార్యదర్శిగా భాగవతపు సతీశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రవికుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తడికల శివకుమార్, నల్లగట్ల రఘు, గంధం మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



విద్యార్థులతో ఉపాధ్యాయులు



విద్యార్థినులతో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థి, సింగరేణి జీఎం శాలెంరాజు

సింగరేణి(కొత్తగూడెం): చుంచుపల్లి మండలంలోని ధన్‌బాద్‌లోని సెయింట్ జోసఫ్ పాఠశాలలో శుక్రవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, పూర్వ విద్యార్థి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలెంరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాలలోని విద్యార్థులు వివిధ పోటీలలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన వారిని అభినందించి బహుమతులు అందజేశారు. డీఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులని, ఆ తరువాత పాఠశాల గురువన్నారు. పాఠశాలల నిర్వాహకులు పిల్లల నుంచి ఫీజుల గురించి కాకుండా పాఠశాలలో వారికి ఎంత విద్యాబోధన చేశాము.. వారేమి నేర్చుకున్నారని గమనించాలని సూచించారు. ఈ రోజుల్లో గంజాయి చాక్లెట్ల రూపంలో వస్తున్నాయి. పిల్లలను వాటికి ఆకర్షితులు కాకుండా చూడాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యాలదేనన్నారు. ఏరియా జీఎం శాలెంరాజు మాట్లాడుతూ.. తాను ఈ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్నానని, ఇక్కడ విద్యతోపాటు, వినయం, విధేయత, క్రమశిక్షణ నేర్చుకొని వేలాది మంది ఉద్యోగులతో పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టూ టౌన్ సీఐ రమేష్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదివాసీల జోలికొస్తే సహించం..

చుంచుపల్లి: ఆదివాసీల జోలికొస్తే సహించేది లేదని, వారికోసం ఎంతటి పోరాటాలకైనా సిద్ధమని అఖిలపక్ష నేతలు హెచ్చరించారు. శనివారం చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ పంచాయతీ ఆదివాసీ నగర్‌లో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రశాంత్ నగర్ పంచాయతీలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారిని ఇప్పటికే రెండుసార్లు ప్రభుత్వాధికారులు గుడిసెలకు తొలగించారని, నిర్బంధం విధించి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి, నానా ఇబ్బందులకు గురి చేశారని ఇవి మానుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో పల్లె ప్రకృతి వనానికి కేటాయించిన భూమిలో అక్రమంగా గుడిసెలు వేసుకున్నారని ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో అధికారులు గుడిసెలను తొలగించాలని చూస్తున్నారని, గుడిసెలు తొలగిస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో తోట దేవీప్రసన్న, రాయుడు నాగేశ్వరరావు, లిక్కి బాలరాజు, డాబా నాగేశ్వరరావు, వాసం రామకృష్ణ, లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీ మేరెడ్డి వసంత, ఇమంది ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

'సెయింట్ జేవియర్'లో ఘనంగా సంక్రాంతి



విద్యార్థులను ఆశీర్వదిస్తున్న ఉపాధ్యాయులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని సెయింట్ జేవియర్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. విద్యార్థులు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఫ్యాన్సీ డ్రెస్సులలో ఆకట్టుకున్నారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అడ్వకేట్ మల్లెల ఉషారాణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జాస్మిన్, ఫాదర్ ప్రతాప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు



విజేతగా నిలిచిన సుదిమళ్ల జట్టు

టేకులపల్లి: టేకులపల్లి మండలంలోని ఆర్‌సీపేట పంచాయతీ పాతర్లగడ్డలోని మురుట్ల చెరువు గ్రౌండ్‌లో స్థానిక యూత్ ఆధ్వర్యంలో మూతి సాగర్ జ్ఞాపకార్థం ఈనెల 5న ప్రారంభమైన క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. టేకులపల్లి, ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి, బయ్యారం మండలాల నుంచి మొత్తం 25 జట్లు హోరా హోరీగా తలపడ్డాయి. తొమ్మిది రోజుల పాటు జరిగిన ఈ టోర్నీలో విజేత సుదిమళ్ల (ఇల్లెందు) జట్టుకి రూ.20,016, ద్వితీయ పాతర్లగడ్డ సాగర్11 (టేకులపల్లి) జట్టుకి రూ.12,016 బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల స్వామి, రమాకాంత్, ముడిగ సమ్మయ్య, సూరే రమేష్, మేకల వినోద్, మేకల చంటి, బుడిగ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఊరెళ్తున్నారా.. ఇల్లు జాగ్రత్త..



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

కొత్తగూడెంటౌన్/జూలూరుపాడు: సంక్రాంతి పండుగ సందర్భంగా ఊళ్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని రామవరం టూటౌన్ సీఐ రమేష్, జూలూరుపాడు సీఐ ఎం.శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయాల్లో విలేకరులతో మాట్లాడారు. దూరప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్‌లో తెలియజేయాలని సూచించారు. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊరెళ్లిన వారి ఇళ్లపై పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఇంట్లో బంగారు నగలు, నగదును వెంట తీసుకెళ్లాలని చెప్పారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలని తెలిపారు. బీరువా తాళాలను తమతోపాటే తీసుకెళ్లాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, రాత్రివేళల్లో గస్తీని ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. అనుమానాస్పదంగా వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసు శాఖ సూచనలు పాటించి దొంగతనాలు నియంత్రణకు ప్రజలు సహకరించాలని కోరారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జూదం, కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలంతా ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుంది..



కొమరారంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ రవీందర్, ఎస్సై గిరిధర్‌రెడ్డి

ఇల్లెందురూరల్: క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ పటిమ, మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని ఒడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో చల్లసముద్రం ఉమ్మడి గ్రామపంచాయతీ స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. మాట్లాడుతూ.. సెలవులను సద్వినియోగం చేసుకునేలా యువత ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. స్వగ్రామాలకు వెళ్లడం, పంటచేలను సందర్శించడం, స్నేహితులతో కలసి ఆటలు ఆడుకోవడం, పెద్దలతో కబుర్లు చెప్పడం వంటివి మంచి జీవితానికి పునాదులు వేస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చాట్ల బాగ్యమ్మ, చల్లసముద్రం సర్పంచ్ తాటి చుక్కమ్మ పాల్గొన్నారు.

కొమరారంలో..

కొమరారంలో పీవైఎల్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన కొమరారం ఉమ్మడి గ్రామపంచాయతీ స్థాయి ఆటల పోటీలను సీఐ రవీందర్, ఎస్‌ఐ గిరిధర్‌రెడ్డి, ఎన్డీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని కొద్దిసేపు వారితో కబడ్డీ, వాలీబాల్ ఆడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బానోత్ సంతు, వాంకుడోత్ శ్రీను, మోతీలాల్, జోగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి



వాలీబాల్ విజేతలకు బహుమతి అందజేస్తున్న వజ్జ బాబు

పాల్వంచరూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రభుత్వం ప్రోత్సహించాలని రేగులగూడెం యూత్ ఆర్గనైజర్ వజ్జ బాబు కోరారు. మండల పరిధిలోని రేగులగూడెం గ్రామంలో ఈనెల 11 నుంచి 13 వరకు యూత్ ఆర్గనేజేషన్ ఆధ్వరంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో 9 జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. మైలారం జట్టు ప్రథమ స్థానం సాధించగా.. లక్ష్మీదేవిపల్లి ద్వితీయ స్థానం దక్కించుకుంది. విజేతలకు బాబు బహుమతులను ప్రదానం చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసం రాంబాబు, కాలం శ్రీను, గుండెగాని రమేష్, పోలే బోయిన వెంకన్న, కుర్సం రాములు, కల్తీ శశికుమార్, కళ్యాణ్, రజనీబాబు, శరత్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



టేకులపల్లి ఉన్నత పాఠశాల 2001-02 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

టేకులపల్లి: టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001–02 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 23 ఏళ్ల తరువాత కలుసుకున్నారు. శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆనాటి ఉపాధ్యాయులతో కలిసి సమావేశమైన గత స్మృతులను స్మరించుకున్నారు. ఒకరికొకరు ఉద్యోగం, పిల్లల గురించి మాట్లాడుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో 2001–02 పదో తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లాలు, మాధవరావు, వాసు, శర్మ, శ్రీనివాస్, శర్మ, హెచ్‌ఎం శ్రీనివాస్, సర్పంచ్ బోడ నిరోషా, బోడ మంగీలాల్, డి.వీరన్న, ధర్మా, కిషన్, చంద్రమౌళి, వేణు, బాబురావు, కవిత, స్వాతి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

అన్నదానం

కొత్తగూడెంఅర్బన్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా కొత్తగూడెంలోని శ్రీసత్యసాయి అనాథాశ్రమంలో వృద్ధులకు, విద్యార్థులకు శనివారం అన్నదానం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మార్కెటింగ్ చైర్మన్ పల్లపోతు శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ఇతరులకు సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో 1917లో లయన్స్ క్లబ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షుడు షేక్ దస్తగిరి, కార్యదర్శి లగడపాటి రమేష్‌చంద్, కోశాధికారి చెరకు శ్రీనివాస్, సీనియర్ సభ్యులు మోహన్‌రావు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ



ఇల్లెందురూరల్: అక్షింతలు అందజేస్తున్న దృశ్యం



టేకులపల్లిలో.. పంపిణీ చేస్తున్న రామభక్తులు



జూలూరుపాడు: అన్నారుపాడులో శోభాయాత్ర

ఇల్లెందురూరల్: మండలంలోని బోయి తండా గ్రామపంచాయతీ లక్ష్మీనారాయణ తండా గ్రామంలో ఆయోధ్య నుంచి వచ్చిన అక్షింతలతో ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని యువత అక్షింతలను ప్రతీ ఇంటికి అందజేశారు. ఆయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ జరిగే వరకు అక్షింతలకు పూజా మందిరంలో పూజ చేయాలని సూచించారు.

టేకులపల్లి: అయోధ్య నుంచి వచ్చిన పవిత్ర శ్రీరాముని అక్షింతలు గడపగడపకు అందజేసే కార్యక్రమం శనివారం మండలంలో నిర్వహించారు. శ్రీకోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత భక్తులు ఇంటింటికీ వెళ్లి అందజేశారు.

గోపాలకృష్ణ, బొడ్డుపల్ల బ్రహ్మచారి, బోడ పూన్యా, జాలాది అప్పారావు, రాధాకృష్ణ, మూడు సంజయ్, భూక్యా లాలు, బోడ సరిత, బోడ బాలు, భూక్యా సైదులు, తేరాల రమేష్, శేఖర్, శ్రీనివాస్, తోటకూరి చిట్టెమ్మ, రెడ్యానాయక్, చంద్రమౌళి, జినక బాబు, నాగమణి, గౌతమి, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: అయోధ్య రాముని అంక్షితలను ధర్మజాగరణ సభ్యులు, రామభక్తుల ఆధ్వర్యంలో అన్నారుపాడులో శనివారం శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు.